ప్రభాత
తెలుగు దినపత్రిక
జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
JAYABHERIDAILY.COM
11-12-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 94 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




# రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- 17వ తేది నుండి ఐదు రోజులపాటు తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ఈ నెల 17వ తేది నుండి ఐదు రోజులపాటు తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని సీఎస్ తెలిపారు.రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, తగు రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు.


2 లో

# ఈ సమావేశాల్లో వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు



జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 10:

కేంద్ర ప్రభుత్వం తన వన్ నేషన్ వన్ ఎలక్షన్ 'జమిలి' ఎన్నికల బిల్లును ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుస్తుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై రామ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికను కేబినెట్ ఇప్పటికే ఆమోదించింది. ప్రభుత్వం ఇప్పుడు బిల్లుపై ఏకాభిప్రాయాన్ని ఏర్పరచాలని కోరుకుంటోందని, వివరణాత్మక చర్చల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదా జెపీసీకి పంపవచ్చని సమాచారం. దేశవ్యాప్తంగా ఉన్న మేధావులతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల స్పీకర్లను కూడా ఈ జాయింట్ పార్లమెంటరీ కమిటీ మీటింగ్‌కు పిలవవచ్చు. సామాన్యుల అభిప్రాయం కూడా తీసుకుంటారని తెలుస్తుంది."వన్ నేషన్ వన్ ఎలక్షన్" అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కనీసం ఆరు బిల్లులు పాస్ చేయాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అయితే దానికి ప్రభుత్వానికి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉంటుంది.పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్‌డీఏకు సాధారణ మెజారిటీ ఉన్నప్పటికీ, ఏ సభలోనూ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడం చాలా కష్టతరమైన పనే చెప్పాలి.రాజ్యసభలోని 245 సీట్లలో ఎన్డీఏకు 112, ప్రతిపక్ష పార్టీలకు 85 ఉన్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీకి ప్రభుత్వానికి

...మిగతాది 2 లో

# తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రభుత్వ ఆమోదం

జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. తెలంగాణ బహుజనుల పోరాట పటిమను, సాంస్కృతిక, సాంప్రదాయ, వ్యవసాయ పద్ధతులను, శ్రమించే జీవనశైలిని, భావితరాలకు స్ఫూర్తిని కలిగించే ఒక చిహ్నంగా 'తెలంగాణ తల్లి' ఉండాలని భావించి ఆమోదించినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఆమోదించిన రోజైన డిసెంబర్ 9 తేదీన ప్రతి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 'తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం'గా నిర్వహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తగిన విధంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని వెల్లడించింది.తెలంగాణ తల్లి సాంప్రదాయ స్త్రీమూర్తిగా ప్రశాంత వదనంతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చని చీరలో, సాంప్రదాయ కట్టుబొట్టుతో, మెడకు కంఠ, గుండు పూసల హారం, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు, మెట్టెలు, చెవులకు బుట్టకమ్మలు, ముక్కుపుడకతో మధ్యవయస్సు స్త్రీమూర్తిలా హుందాగా, ఎంతో స్ఫూర్తిదాయకంగా రూపొందించినట్టు ప్రభుత్వం వివరించింది. కుడిచేతితో అభయాన్ని, ఎడమచేతిలో సాంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు ప్రాంతీయ వ్యవసాయ సంస్కృతికి చిహ్నంగా చూపించినట్టు వెల్లడించింది. 'తెలంగాణ తల్లి' విగ్రహం జాతి అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ తల్లి చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం, మరో కోణంలో చూపించడాన్ని నిషేధిస్తున్నట్టు తెలిపింది. తెలంగాణ తల్లి చిత్ర రూపురేఖలను బహిరంగ ప్రదేశాలలో గానీ, ఇతర ప్రదేశాలలో గానీ, లేదా ఆన్‌లైన్‌లో, సామాజిక మాధ్యమాలలో మాటలు లేక చేతలతో అగౌరవపరిచినా, ధ్వంసం చేసినా, కాల్చడం, అవహేళన చేయడం, కించపరచడం వంటి చర్యలను నేరంగా పరిగణించనున్నట్టు ప్రభుత్వం హెచ్చరించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

# మాతృమూర్తులపై ఏంటీ దుర్మార్గం?

## ఆశ వర్కర్ల అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం



జయభేరి, హైదరాబాద్ :

గ్రామ ప్రజలందరికీ మాతృమూర్తులుగా వ్యవహరిస్తోన్న తెలంగాణ తల్లులపై ఏంటీ దుర్మార్గం.? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధనకు కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లపై పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. 'సీఎం రేవంత్.. ఆశా వర్కర్లు మీకు తల్లుల్లా కనిపించడం లేదా ? మాతృమూర్తులపై మగ పోలీసులతో దౌర్జన్యమా ? ఏం పాపం చేశారని నడిరోడ్డుపై లాగిపారేస్తున్నారు ? దళిత, బహుజన ఆడబిడ్డలపై ఇంతటి అరాచకమా ? హోంమంత్రిగా ఉన్న మీకు ఆడవాళ్లంటే అంత చులకనా ? ఇందిరమ్మ రాజ్యమంటే అణచివేతలు, అక్రమ అరెస్టులేనా ? ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు కానీ.. ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని అమలు చేస్తున్నారు మీ సర్కారు దాష్టీకానికి ఆశా నాయకురాలు.. సంతోషిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది ఆమెకు మెరుగైన వైద్యసేవలు అందించాలి..

...మిగతాది 2 లో

# సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజులపాటు రాజస్థాన్ పర్యటన



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాజస్థాన్లోని జైపూర్ వెళ్లి అక్కడే మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో మూడు రోజుల పాటు సీఎం ఫ్యామిలితో జైపూర్ లో జరిగే బంధువుల పెళ్లి వేడుకలకు హాజరయ్యేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ కార్యక్రమం ముగిసిన అనంతరం వెంటనే ఢిల్లీకి వెళ్లి.. ఏఐసీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉన్నారు. దీంతో ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్మెంట్ తీసుకున్నట్లు సమాచారం. . రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వివిధ శాఖల కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి, సమావేశం కానున్నారు. అలాగే రాష్ట్రంలో పీసీసీ కార్యవర్గం విస్తరణపై కాంగ్రెస్ పెద్దలతో చర్చించనున్నట్టు సమాచారం.

# 'గ్రూపు 2' పరీక్షలకు లైన్ క్లియర్

## వాయిదాకు హైకోర్టు నిరాకరణ, షెడ్యూలు ప్రకారమే పరీక్షలు



జయభేరి, హైదరాబాద్:

తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఉన్న అవాంతరం తొలగిపోయింది. పరీక్షలను వాయిదా వేయడం కుదరదని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షెడ్యూలు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే డిసెంబరు 16, 17 తేదీల్లో ఆర్ఆర్‌బీ జూనియర్ ఇంజినీరింగ్ (RRB JE) 16, 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తుండటంతో.. గ్రూప్ 2 పరీక్షల వాయిదా కోరుతూ.. కొందమంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. ఒకే రోజు రెండు ప్రధానమైన పరీక్షలు ఉన్నందున గ్రూప్ 2 వాయిదావేయాలని కోరారు. అయితే వీటిపై విచారణ చేపట్టిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం గ్రూప్ 2 పరీక్షలు వాయిదావేయడాకు నిరాకరించింది.

...మిగతాది 2 లో



# ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి పెట్టుకోవద్దు

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10 :

ఉద్యమకారులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాస్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఇవాళ (మంగళవారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని పెట్టుకున్నారని మండిపడ్డారు. హస్తం

...మిగతాది 2 లో

2 లో

# విగ్రహం వెనుక వివాదం

## తెలంగాణలో మరి ఇంకేం సమస్యలు లేవా..!?

▶▶ మొదటిపేజీ తరువాయి

## రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చెయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 'గ్రూపు2' పరీక్షలకు లైన్ క్లియర్

పరీక్షల నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయినందున వాయిదా వేయలేమని హైకోర్టు వెల్లడించింది. గ్రూప్2 వాయిదా వేయడం వల్ల లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వాయిదా వేసేందుకు నిరాకరిస్తూ హైకోర్టు పిటిషన్లను కొట్టివేసింది.గ్రూప్2 వాయిదాకు హైకోర్టు నిరాకరించడంతో.. పరీక్ష నిర్వహణకు లైన్ క్లియర్ అయింది. దీంతో గ్రూప్2 పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ డిసెంబరు 9న విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ టీజీపీఎస్సీ ఐడీతోపాటు పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో తెలంగాణలో గ్రూప్2 పరీక్షలు నిర్వహించనున్నారు.

**1,368 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు..**

రాష్ట్రవ్యాప్తంగా 1,368 కేంద్రాల్లో టీఎస్‌పీఎస్సీ గ్రూప్2 పరీక్షలు నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 8.30 నుంచి, రెండో సెషన్ మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ప్రారంభంకానుంది. మొదటి సెషన్‌లో ఉదయం 9.30 గంటల వరకు, రెండో సెషన్ పరీక్షకు మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకూ పేపర్ 1, 3 పరీక్షలు.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకూ పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు.

**పేపర్ అంశం పరీక్ష తేదీ సెషన్**

పేపర్1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీ 15.12.2024 ఉదయం
పేపర్2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ 15.12.2024 మధ్యాహ్నం
పేపర్3 ఎకనామిక్స్ అండ్ డెవలప్‌మెంట్ 16.12.2024 ఉదయం
పేపర్4 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ 16.12.2024 మధ్యాహ్నం

**పరీక్ష విధానం..**

గ్రూప్2లో మొత్తం 4 పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 150 మార్కులకు నిర్వహిస్తారు. మొత్తం 150 ప్రశ్నలు, 150 మార్కులు ఉంటాయి. నాలుగు పేపర్లలో కలిపి 600 మార్కులకు మల్టిపుల్ ఛాయిస్ కింద ఎగ్జామ్ నిర్వహించనున్నారు. పేపర్1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్‌పై పరీక్ష మొదటి సెషన్‌లో నిర్వహిస్తారు. పేపర్2లో హిస్టరీ, పాలిటీ, సొసైటీ పరీక్షను రెండో సెషన్‌లో నిర్వహిస్తారు. పేపర్3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్‌పై ఉండనుంది. ఇది డిసెంబరు 16న మొదటి సెషన్‌లో పరీక్ష నిర్వహిస్తారు. ఇక పేపర్4 తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవతరణపై ప్రశ్నలు ఉండగా.. దీన్ని డిసెంబరు 16న రెండో సెషన్‌లో నిర్వహిస్తారు. తెలంగాణలోని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 783 'గ్రూప్2' పోస్టుల భర్తీకి 2022, డిసెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్‌రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## మాతృమూర్తులపై ఏంటీ దుర్మార్గం?

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి లేకపోతే ఆశా వర్కర్ల ఆగ్రహజ్వాలను తట్టుకోలేరు.'అని పేర్కొన్నారు. అటు, మాజీ మంత్రి హరీష్ రావు సైతం ఈ వ్యవహారంలో పోలీసులు, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాగా, ఇచ్చిన హామీ ప్రకారం తమకు రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని కోఠి డీఎంఈ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఏడాది గడిచినా తమకు న్యాయం చేయడం లేదని ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకుని ఆశా వర్కర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఏసీపీ శంకర్‌ను ఒక్కసారిగా ఆశా కార్యకర్తలు చుట్టుముట్టారు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వాహనాల్లోకి బలవంతంగా ఎక్కించే ప్రయత్నం చేశారు. వారిని పోలీస్ స్టేషన్లకు తరలించేందుకు వాహనం ఎక్కిస్తున్న సుల్తాన్ బజార్ సీఐ శ్రీనివాస్ చారిపై ఓ ఆశా కార్యకర్త చేయి చేసుకున్నారు. తాను చెయ్యి పెట్టినట్లు గమనించకుండా డోర్ వేయడంతో వెంటనే స్పందించిన ఆ ఆశా వర్కర్ సీఐ చెంప చెళ్లుమనిపించారు. వెంటనే స్పందించిన మహిళా పోలీసులు ఆశా వర్కర్‌ను కొట్టారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మహిళా కార్యకర్తలతో పోలీసులు ఇలాగే ప్రవర్తిస్తారా.? అంటూ మండిపడ్డారు. అటు, పోలీసుపై చేయి చేసుకోవడాన్ని పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంది.

## వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లు

కనీసం 164 ఓట్లు అవసరం.లోక్‌సభలో కూడా 545 సీట్లకు గాను ఎన్‌డీఏకు 292 సీట్లు ఉన్నాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ మార్క్ 364 వద్ద ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల విధానం వల్ల సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోందని ప్రభుత్వం కొంతకాలంగా ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని ఎన్డీఏ సర్కార్ కంకణం కట్టుకుంది. కొన్నిసార్లు అనేక దశల్లో జరిగే రాష్ట్ర ఎన్నికలను నిర్వహించడంలో పోల్ కమీషన్ ఎదుర్కొంటున్న లాజిస్టికల్ సవాలును ఎత్తి చూపుతూ ప్రతిపక్షం ఈ ఆలోచనను సరికాదని విమర్శిస్తుంది. "ఒక దేశం ఒకే ఎన్నికలు" అమలు 2029 తర్వాత మాత్రమే సాధ్యమవుతుందని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ నివేదికలో సిఫార్సు చేసింది.

## ఉద్యమకారులతో పెట్టుకోవద్దు

గుర్తుతో ఉన్న తెలంగాణ తల్లి ప్రజలకు వద్దని అన్నారు.బీద తెలంగాణ తల్లిని పెట్టామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. తెలంగాణ ఆడబిడ్డలు ధనవంతులు కావద్దా అని ప్రశ్నించారు. ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదని చెప్పారు. ఉద్యమకారులతో పెట్టుకోవద్దని కవిత అన్నారు. "ఉద్యమ కాలంలో టీజీ అని ఉంది కాబట్టి రాష్ట్రానికి టీజీ అని పేరు పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి పెట్టిన విగ్రహంలో ఏం ప్రత్యేకత ఉంది. జొన్నలు, మక్కలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పండవా. తెలంగాణలో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ. బతుకమ్మకు కాంగ్రెస్ హస్తం గుర్తు పెట్టి ఇదే తెలంగాణ తల్లి అంటున్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు నజరానా ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళలకు విగ్రహాలు పెట్టి పురుషులకు వరాలు ఇస్తున్నారు. బెల్లి లలిత, మల్లు స్వరాజ్యం ఇతర తెలంగాణ మహిళా మణులకు గుర్తింపు ఏది. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి తెలంగాణ జాతరలు, ఆడబిడ్డల పేర్లు తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే పెట్టుకోవాలని ప్రభుత్వం గెజిట్ ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. ఉద్యమ కాలం నాటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రజలు కోరుకున్నారు. ప్రభుత్వం ప్రజలను భయపెట్టడం సరికాదు" అని కవిత పేర్కొన్నారు.



# విగ్రహం వెనుక వివాదం



## తెలంగాణలో మరి ఇంకేం సమస్యలు లేవా..!?

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త దుమారం రేగుతోంది తెలంగాణ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రభస ఒకవైపు ఇంకవైపు తెలంగాణ తల్లి విగ్రహం రభసగా మారుతుంది ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్న ప్రజలు ఇష్ట రీతిగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వాల తీరు తెనులపై "జయభేరి" సగర్వంగా అందిస్తున్న కౌంటర్ విత్ కుడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర వివరణ....**

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రం సాధించుకున్న 10 ఏండ్ల స్వతంత్ర పాలనలో మేం బహు గొప్పగా చేశాం అంటూ చెబుతున్న గత పార్టీ నేతలు తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం దుమారాన్ని రేకెత్తించేలా రాష్ట్ర నలుమూలలో తెలంగాణ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాల అర్పణ చేస్తూ ధర్నాల నిర్వహించారు. ఇదిలా ఉంటే ఇంకో వైపు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళ యొక్క ఆహారాన్ని మేము ప్రతిబింబించేలా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశాం... అందులోనే తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు కనిపించేలా పచ్చని చీరను కట్టి ఎర్రని జాకెట్ తొడిగి అభయ హస్తాన్ని చూపించేలాగ ఉంది అంటూ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. రెండు వాదనలను ఒకసారి పరిశీలిస్తే... గతంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఒక కిరీటం.. కంకులతో పాటు మొక్కజొన్న కంకి అలాగే బతుకమ్మ ఇలా ఒక దేవత రూపంలో ఏర్పాటు చేశారు. మరి ఇప్పుడు ఒక సగటు మహిళ పచ్చ చీర కట్టుకొని సమైక జీవనం ఏ విధంగా ఉంటుందో దాన్ని ప్రతిబింబించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు అయింది. ఈ రెండింటినీ ఒకసారి మనం పరిగణలోకి తీసుకుంటే ఇందులో ఎవరు తక్కువ ఏం తినలేదు అన్నట్టు అనిపిస్తుంది.. ఎందుకంటే గత ప్రభుత్వం గడిల పాలనను తొలగించాలని మార్పు కోసం ప్రజలందరూ తిరగబడి తమ కున్న ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక ఆ సమయంలోనే యాదాద్రిలో జరిగే ఆలయ నిర్మాణం లోనూ కేసీఆర్ ఆనవాలు కనిపించేటట్టుగా బొమ్మలు చెక్కడం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం వెరసి అది ఆపేలా జరిగింది. ఇక తెలంగాణ తల్లి విగ్రహం 10 సంవత్సరాల కాలంలో నాటి ప్రభుత్వం ఒక విగ్రహాన్ని కూడా నిర్మించా లేకుండా ఉన్న విగ్రహానికి గులాబీ కలరు అంటించి గాంభీర్యాన్ని ప్రదర్శించేలా చేశారు. అది ఆ పార్టీ సింబల్ ని ఉట్టిపడేలా చేస్తున్న అందులో బతుకమ్మ పండుగను ప్రతిమభించేలా ఒక చేతిలో బతుకమ్మను పెట్టిన విధానం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కల్లకట్టినట్టుగా ప్రజలకు చూపించడం అదే పండుగ రోజున మహిళలందరికీ చీరలను అందించే ఒక పాత సంస్కృతికి శ్రీకారం చుట్టారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఇది తెలంగాణ తల్లి విగ్రహం అనిపించారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా కెసిఆర్ ఆనవాళ్లు కనిపించకుండా అధిక అడుగులు వేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు...

ఇప్పుడున్న తెలంగాణ తల్లి విగ్రహంలో అభయ హస్తాన్ని చూపిస్తూ ఇది మా హస్తం గుర్తు అనేలా ఉంది.. అలాగే కంకి మొక్కజొన్న కంకులు వరి కంకి ఇట్లా మరొక చేతితో పట్టుకొని పచ్చని చీర గట్టి తొడిగి తెలంగాణ మహిళ శ్రమజీవులకు ప్రత్యేక చిహ్నంగా ఆకృతిని తీర్చిదిద్దారు... ఇక కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోకుండా తమ దైన మూస పద్ధతిలోనే తెలంగాణ తల్లి విగ్రహానికి తుదిమెరుగులు దిద్దారు.. ఇక్కడ టిఆర్ఎస్ పార్టీ ఇటు కాంగ్రెస్ పార్టీ రెండు దొందె అన్నట్టుగానే కొనసాగింది... విగ్రహం వెనుక అసలు వివాదం మరి ఇంకే సమస్య లేనట్టుగా తెలంగాణ సమస్యలన్నీ తీరినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సమస్యలు ఇక లేకుండా పోయాయి అన్నట్టుగా సంవత్సర కాలంలో ఏమేం కార్యాలు చేసాము అని చెప్పుకొస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా అపవాదులను మూటకట్టుకుంటుంది. ఎలక్షన్ సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా ప్రవేశపెడతామ అని చెప్తూ 100 రోజుల్లో చేస్తాం అన్న పనులు కాస్త మందుగా సాగిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రం ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్ళింది. ఇక మిగతా ఏ ప్రభుత్వ పథకాలు కానీ ప్రజల్లోకి అంతగా పోలేదు. సమగ్ర సర్వే ప్రజాపాలన ఆశాజనకంగా సాగిన దాని పర్యవసానం ఎలా ఉండబోతుంది అన్న సవా లక్ష ప్రశ్నలు ప్రజల్ని వేధిస్తున్నాయి.

ఇక రైతు రుణమాఫీ కొంత జరిగిన ఇంకా బ్యాంకులో జమ కాలేదు అని రైతులు వెలవెలబోతున్నారు. ఇంకోవైపు మహిళలకు ఆర్థిక సహాయం చేయుట అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అంతగా పని చేసినట్టుగా గ్రామస్థాయిలో కనిపించడం లేదు.. ఇలా చెప్పుకుంటూ పోతే 10 ఏండ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎంత నాన్న గోసపడ్డారు మళ్ళీ ఒక సంవత్సర కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని మళ్లీ లేవనెత్తే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి... గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం కాస్త మెరుగుపడుతుంది అనుకొని ఉద్యోగ అవకాశాల నోటిఫికేషన్లు కొంత ప్రకటించిన ఆ మేరకు ఉద్యోగాలు టీచర్ల నియమకాలు అయితే బాగానే జరిగాయి. సామాజికంగా అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎన్నో అవకతవకలు జరుగుతున్న ఇంకా జరగాల్సింది చాలా ఉంది అంటూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది అంటూనే కొంత కొంత మార్పులు తీసుకొద్దామని క్రమంలోనే ఇవాళ తెలంగాణ తల్లి విగ్రహ మార్పుకు



**కడారి శ్రీనివాస్**
**కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత గాయకులు, సామాజిక ఉద్యమకారులు**

శ్రీకారం పడింది. విగ్రహం వెనుక వివాదాలు అన్ని మూసుకుపోయేలా విగ్రహ వివాదం కాస్త కల్వకుంట్ల కవిత గట్టిగానే కౌంటర్ ఇచ్చింది... అనేక ఇతర రాష్ట్రాల్లో జొన్న కంకులు మొక్కజొన్న కంకులు లేవా మన తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు సంబంధించిన ఆనవాలు పూర్తిగా తీసేశారు అని చేసినా కౌంటర్ కు తెలంగాణ శ్రేణులు నిరసన కార్యక్రమాలు బాగానే చేసిన కాంగ్రెస్ శ్రేణులు మాత్రం భారీగానే కౌంటర్లు ఇస్తున్నారు. అంటే సమస్యలు ఎన్ని ఉన్నా ఇబ్బందులు ఎన్నైనా ఏదో ఒక సమస్యను ప్రజల్లో నెట్టేస్తే అవి వాళ్లే మాట్లాడుకొని అనేక భిన్నభిప్రాయాలు వచ్చిన తర్వాత తీసుకోవచ్చు అనే ఆలోచనతో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు...

ఏదేమైనా విగ్రహం వెనుక వివాదం నిప్పు రాసుకుంటున్న ఇంకవైపు కేటీఆర్ అరెస్టు అవుతాడా కేసీఆర్ అరెస్ట్ అవుతాడా హరీష్‌రావు అరెస్టు అవుతాడా అనే అనుమానాలు మాత్రం కనుమరుగైపోతున్నాయి... ఇక సాధారణ తెలంగాణ ప్రజలు ఎవరిని తక్కువ తినలేదు దొందు దొందే అన్న రీతిలో విగ్రహ వివాదం చెలరేగుతుంది అంటూ పెదవి విరుస్తున్నారు... ఏ ప్రభుత్వం అయినా ఉచితాలు అందివ్వకుండా ప్రజలకు ఉచితమైన విద్య వైద్యం ఉద్యోగ కల్పన సరిగ్గా చేస్తే ఈ ఉచితాలు అవసరం లేదనేది మెజారిటీ ప్రజలు బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు... కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం మార్పు వస్తుందనుకుంటే కెసిఆర్ చేసిన పనుల్ని మారుస్తున్నారని కామెంట్లు కూడా లేక పోలేదు... విగ్రహాన్ని పక్కన పెట్టండి మొదలు ప్రజల్లో అనేక సంక్షేమ ఆర్థిక ప్రగతి కుంటుపడిపోతున్న ఈ తరుణంలో మరి ఏ సమస్య లేదన్నట్టుగా విగ్రహం పెట్టి దానిపై కామెంట్లు చేయడం మానుకోవాలి... తెలంగాణ రాష్ట్రం స్వతంత్ర ప్రతిపత్తి పాలన చేసుకునే విధంగా ఎందరో త్యాగాల ఫలితంగా ఏర్పాటైన రాష్ట్రంలో వాడు పోతే వీడు వీడు పోతే ఇంకొకడు అన్నట్టుగా ఎవరికి వారే తమ ట్రేడ్ మార్కును ఏర్పాటు చేసుకుంటున్నారు.. ఇదంతా ప్రజలు బాగానే గమనిస్తున్నప్పటికీ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

తెలంగాణలో ఇంకా రహదారుల విస్తరణ కుంటుపడింది 10 సంవత్సరాల నుంచి నోచుకోని రోడ్ల మరమ్మతులు నిర్మాణాలు ఇంకా అలానే కుంటుపడి ఉన్నాయి... విద్యార్థులకు బస్సుల్లో ప్రయాణించాలంటేనే నరకయాతనంగా మారుతున్నాయి.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మరేమీ సమస్యలు లేవన్నట్టుగా విగ్రహం బూచి ఏర్పాటు చేసి దాని వెనుక అనేక సమస్యలను కప్పేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క అసమర్థతకు నిదర్శనంగా కనిపిస్తోంది.. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకి తగ్గట్టుగా బొమ్మలు మార్చుకుంటూ పోతే మిగిలేది బొమ్మలే మిగులుతాయి తప్ప ప్రజా జీవన విధానం తప్పదు... అయినా తెలంగాణ తల్లి విగ్రహం ఏదో ఒకటి ఉంటే బాగుంటుంది కానీ ఇలానే ఉండాలి అన్నట్టుగా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగితే రానున్న రోజుల్లో తెలంగాణ యువత తప్పుదోవ పట్టి రాష్ట్ర యువత శక్తి నిర్వీర్యం కాక తప్పదు... ఒక తెలంగాణ తల్లి విగ్రహంలోనే కాదు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి వారి పుస్తకాల్లో తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పుడు ఒక గుర్తు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరొక గుర్తులు మార్చే ప్రయత్నాలు మానుకోవాలి... ఏ పార్టీ వస్తే ఆ పార్టీకి తగ్గట్టుగా అన్ని మార్చుకుంటూ పోతే విగ్రహాలు గుడులు గోపురాలు ఆలయాలు ఇవే మిగులుతాయి కానీ ప్రజా ఆరోగ్యం ప్రజాజీవన విధానం ఆర్థిక విద్యా విధానంలో ఎలాంటి మార్పు రాదు... ఇకనైనా అధికారంలోకి వచ్చిన పార్టీలైతేనేమి ప్రతిపక్ష పార్టీలో ఉన్నవారైతే నేమి బుద్ధి తెచ్చుకొని ప్రజల సంక్షేమం వైపు ప్రతిపక్షంలో కూర్చున్న పార్టీ సమస్యలను లేవనెత్తి ప్రభుత్వంతో పని చేయించుకోవాలి. అంతేకానీ ప్రభుత్వం చేసే ప్రతి పనిని ఎండగడుతూ ఉండడం సమంజసం కాదు... నేటి రాజకీయ పరిస్థితులు అలా ఉండడం లేదు.ప్రతిపక్ష పార్టీ అంటే ప్రభుత్వం ఏ పని చేసినా ఎండగట్టడమే పనిగా పెట్టుకుంటుంది. ఇక అధికారంలోకి వచ్చిన పార్టీ తామేది చేస్తే అదే కరెక్ట్ అనేలా చేస్తోంది. ఇది ప్రజాస్వామ్యంలో విరుద్ధం.. ప్రజా ఆమోదయోగ్యంతో ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలకు సంక్షేమ అభివృద్ధి రంగాల్లో ముందు పోటీపడాలి కానీ ఇలాంటి విగ్రహాల విషయంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చూసుకోవాలి...

# విగ్రహ మార్పు..

## ఎవరికి మైలేజ్.. ఎవరికి డ్యామేజ్...




**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10:**

విగ్రహాలు స్ఫూర్తిదాయకాలు.. చరిత్రపుటలపై చేసిన చెరుగని సంతకాలు.. భావజాలానికి ప్రతీకలు.. భావోద్వేగాలకు వేదికలు. అయితే ఈ భావజాల జాతరలో తెలంగాణ తల్లి విగ్రహ రూపం రాజకీయ రగడను రాజేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరిక పోకడలు ఉన్నాయని కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ తల్లికి కొత్త రూపం ఇచ్చింది. దీంతో విగ్రహం చుట్టూ వివాదం మొదలైంది.దేవత వేరు, తల్లి వేరు అంటూ కాంగ్రెస్ సర్కార్ బలంగా వినిపిస్తోంది. తల్లి ప్రతిరూపంగా ఉండాలనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాదాసీద రూపం ఇచ్చామని సీఎం అసెంబ్లీ సాక్షిగా స్పష్టం చేశారు. తల్లి వజ్ర వైడుర్యాలతో భుజకీర్తులు, కిరీటాలతో ఉండాలా అని సీఎం ప్రశ్నించారు. ఒక వ్యక్తి, ఒక పార్టీ ఆలోచనే తెలంగాణ ఆలోచనగా కొందరు చెప్తున్నారని అన్నారు.ఈ విగ్రహ రూపంపై బీఆర్ఎస్, బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. విగ్రహంలో బతుకమ్మను విస్మరించి.. తెలంగాణ సంస్కృతినే అవమానించారని ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. పైగా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తును ప్రతిబింబించేలా విగ్రహాన్ని రూపొందించారు తప్పా.. తెలంగాణ తల్లి విగ్రహం కానే కాదని అంటున్నాయి. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తల్లి విగ్రహమే అని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.మన దేశంలో విగ్రహ రాజకీయాలు కొత్తేమి కాదు. కుల, మత, ప్రాంతీయ, సాంఘీక , రాజకీయ ధృక్పదానికి ఎన్నో విగ్రహాలు ప్రతీకలుగా నిలిచాయి. రాజకీయ పార్టీలు ఓట్ల కోసం విగ్రహాలను వాడుకున్న సందర్భాలు కోకొల్లలు. విగ్రహ ఏర్పాటు నుంచి విధ్వంసాల వరకు ఎన్నో ఘటనలు సాక్ష్యాలుగా నిలిచాయి. మొదట స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు వారి త్యాగాలకు గుర్తుగా ఏర్పాటు చేసుకున్నాం. తర్వాత రాజకీయ నేతల విగ్రహాలు రోడ్లపై కొలువుతీరాయి. ఇలా దేశంలో పెద్ద ఎత్తున విగ్రహ రాజకీయాలు మొదలయ్యాయి. ఈ విగ్రహాల ద్వారా తమ పార్టీ భావజాలాన్ని తీసుకువెళ్లడమే ప్రధాన ఉద్దేశం. చివరకు ఇవన్నీ ఓట్ బ్యాంకు రాజకీయాల కోసమే అని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు.తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుగు తల్లికి పోటీగా ఉద్యమకారులు తెలంగాణ తల్లి భావన తీసుకువచ్చారు. కేసీఆర్ సహా ఉద్యమ నేతలు తెలంగాణ తల్లి విగ్రహ భావజాలాన్ని తెలుగు తల్లికి పోటీగా తీసుకువచ్చి తెలంగాణ వ్యాప్తంగా ఈ విగ్రహాల ప్రతిష్టాపన చేశారు. ప్రతీ ఉద్యమ కార్యక్రమానికి ముందు తెలంగాణ తల్లికి అంజలి ఘటించడం, జయ జయహే తెలంగాణ పాట ఆలపించడం ఉద్యమంలో భాగమైంది. ఇలా తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. పదేళ్ల పాలన తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహంలోను, ప్రభుత్వ అధికారిక చిహ్నంలో మార్పులు తేవాలని నిర్ణయించారు. అందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహంలో కొన్ని మార్పులు చేశారు. దీన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఉద్యమంలో ప్రాచుర్యం పొందిన తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా చేయి గుర్తుతో ఉన్న విగ్రహంగా మార్చారంటూ విమర్శలు చేస్తోంది. అయితే తిరిగి తాము అధికారంలోకి వస్తే మళ్లీ పాత తల్లి విగ్రహాన్నే ప్రతిష్టిస్తామని చెబుతోంది. మొత్తంగా తెలంగాణలో విగ్రహ రాజకీయం ముదిరి రెండు పార్టీల మధ్య మరింత చిచ్చు రాజేస్తోంది. మరి ఈ విగ్రహ వివాదంతో ఏ పార్టీకి ఎంత లబ్ధి చేకూరుతుందన్నదానికి భవిష్యత్తే సమాధానం చెప్పాలి.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో సుమారు 20లక్షల వ్యయంతో పలు వీధుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సారధ్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రశంసిస్తూ వారు ఎప్పుడూ ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉంటూ, డివిజన్లోని సమస్యలను ఓ ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకుంటూ.. పార్టీ నాయకులను అందరిని కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. గడిచిన నాలుగు సంవత్సరాలలో చిల్కానగర్ డివిజన్లో సుమారు 80 కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. మంగళవారం సుమారు 20 లక్షల వ్యయంతో సీవరేజ్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధుల సేకరణలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి డివిజన్ ప్రజల తరపున, మా తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ అధికారులు GM సంతోష్ కుమార్, DGM రజనీకాంత్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## పద్ధతులు మార్చుకుంటేనే ప్రభుత్వానికి మనుగడ

■ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) ఆధ్వర్యంలో మంగళవారం దేశోద్ధారక భవన్, బషీర్ బాగ్ లో 'ప్రజల ఆకాంక్షలు _ ఏడాది ప్రభుత్వ పాలన' అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. TUWJ రాష్ట్ర అధ్యక్షుడు కే. విరహత్ అలీ మోటివేటర్ గా వ్యవహరించారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో OU జర్నలిజం విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ పద్మ షా, తెలుగు రాష్ట్రాల ఎన్నికల నిఘా వేదిక అధ్యక్షుడు డాక్టర్ వి.వి రావు, ప్రముఖ గేయ రచయిత, ప్రజా గాయకులు మాస్టార్జీ, ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్, సామాజిక విశ్లేషకురాలు సజయ, సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సామాజిక విశ్లేషకుడు డాక్టర్ పి. వినయ్ కుమార్, లోక్ సత్తా నాయకుడు,సీనియర్ పాత్రికేయుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, కోవా అధ్యక్షుడు మజార్ హుస్సేన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది ముస్తాన్ మాలిక్ తదితరులు పాల్గొని ప్రభుత్వ ఏడాది పాలనపై వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు.రాష్ట్రంలో పదేళ్ళు అధికారం చేపట్టిన గత బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా అగుపించడం లేదని రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్న మెజార్టీ వక్తలు అభిప్రాయపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా కొన్ని పద్ధతులు మార్చుకుంటేనే మనుగడ సాగిస్తుందని వారు సూచించారు. ఈ సమావేశంలో TUWJ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాలభైరవ ఆలయ బ్రహ్మోత్సవాలు

■ కొండా సురేఖని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్ యాదవ్, దేవాలయ కమిటీ తో కలిసి ఆహ్వానించారు. డిసెంబరు 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాన్ని మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు మంత్రికి అందచేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కన్నయ్యా, దేవాలయ కమిటీ సభ్యులు కంచమీద శివయ్య, పూజల లక్ష్మణ్, ఈగ సంతోష్, నిదానకవి సుధాకర్ , శామీర్పేట్ వినోద్ రెడ్డి, ఉపేందర్, పూజల ప్రభాకర్, లింగంపల్లి రామకృష్ణ,పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



**జయభేరి, గజ్వేల్ డిసెంబర్ 10 :**

గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కొత్త నిర్మల వారి కుటుంబ సభ్యులను గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శించరు.అలాగే వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. వారి వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు గోలి సంతోష్, అత్తెలి రవి తదితరులున్నారు

# క్రీడల వలన శారీరక మానసికంగా ఉల్లాసం

**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల కళాశాల మైదానంలో చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన CM CUP టోర్నమెంట్ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటీమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ MLC పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ MLA చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ PCC ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ MLA మలిపెద్ది సుదీర్ రెడ్డి, DCC జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషద్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, ADDL కలెక్టర్ విజయేందర్ రెడ్డి, RDO సైదులు, B బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచి అబ్బాసాని యాదగిరి యాదవ్, మునిసిపల్ కమిషనర్ N చంద్రశేఖర్. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేట్ పాటశాల బాలికలు, బాలులు కలిసి ఈ ఆటల పోటీల్లో పాల్గొన్నారని ఈ సంధర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, క్రిడలో అన్ని రకాల పోటీ శారీరక శ్రమలు, ఆటలు ఉన్నాయని సాధారణం, వ్యవస్థీకృత భాగస్వామ్యం ద్వారా, పాల్గొనేవారికి ఆనందాన్ని అందించేటప్పుడు శారీరక సామర్థ్యం నైపుణ్యాలను ఉపయోగించడం, నిర్వహించడం, మెరుగుపరచడం, కొన్ని సందర్భాల్లో ప్రేక్షకులకు వినోదం. క్రీడలు ఒకరి శారీరక ఆరోగ్యానికి సానుకూల ఫలితాలను ఇస్తాయి. ఒకే పోటీదారుల మధ్య నుండి, వందలాది మంది ఏకకాలంలో పాల్గొనేవారి వరకు, జట్లలో లేదా వ్యక్తులుగా పోటీ పడే వందలాది క్రీడలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం. ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కూతడి రవీందర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచెందర్ రెడ్డి, వైస్ బొక్క సత్తి రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, DCC కార్యదర్శి ఆంజనేయులు, bc సెల్ అధ్యక్షుడు గాజుల వీరేంధర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మునిసిపల్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, మొయినార్టీ అధ్యక్షుడు రఫీ ఉద్దీన్, మాజీ వార్డుసభ్యులు సుధాకర్, మాజీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు పంతులు, శశిధరన్, శివప్రదీప్ రెడ్డి, సాయి చరణ్, రఫీ ఉద్దీన్, కయుమ్, సారా శ్రీనివాస్ గౌడ్, ఫాయుమ్, జగదీష్, హరీష్, శివరాత్రి సురేష్, కార్తిక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు గురుకుల కళశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, విద్యార్థులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.





# గురుకుల కళాశాలని కేజీ టు పీజీగా చేయాలనీ మంత్రి వినతిపత్రం

**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ పట్టణంలోని ప్రస్తుతంగా ఉన్న బస్ స్టాప్ ని డిపోగా మార్చుటకు, అలాగే గురుకుల కళాశాలని కేజీ టు పీజీగా చేయాలనీ మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ ఐటీ శాఖ మంత్రి దుద్దుళ్ళ శ్రీధర్ బాబుకి వినతిపత్రం అందజేసిన ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్. హైదరాబాదు ప్రాంతానికి అత్యంత దగ్గరలో ఉన్న పట్టణం ఘట్కేసర్ ఉన్నది. హైదరాబాదులో పనిచేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు,సాఫ్ట్ వేర్, ఉద్యోగులు వేలాది మంది ఇకనుండి హైదరాబాద్ కి ప్రయాణం ప్రతిరోజు చేస్తుంటారు, రైల్వే స్టేషన్ సదుపాయం కూడా ఇక్కడే ఉన్నది, ప్రస్తుతం ఉన్న బస్టాపు విస్తరణ 1500 గజాలు, జిల్లా పరిషత్ బాల బాలికల పాఠశాల విస్తరణ 1 ఎకరంలో నిర్మించారు. ఈ పాఠశాలను గురుకులాల్లోకి మర్చి, దాని కేజీ టూ పీజీ చేసి ఘట్కేసర్ సమీపంలోని మేడిపల్లి, కీసర, బీబీనగర్ మండలంలోని ప్రజలకు ఉపయోగపడుతుంది. ఈ గురుకులు ఆస్తులను కాపాడాలి, కబ్జాకి గురకాకుండా, గురుకులుకి పూర్వ వైభవం తేవాలని, మంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో MLC పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపేది సుదీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజరేష్ యాదవ్, డీసీసీ మేడ్చల్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లిపావని జంగయ్య యాదవ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్, గడియారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## క్రీడలు మానసిక ఉల్లాసంన్ని కలిగిస్తాయి

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 10 :**

క్రీడాలతోనే మానసిక ఉల్లాసం పొందొచ్చని ఎంపిడిఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి,ఏఎంసీ డైరెక్టర్ బుడిగే యాదగిరి క్రీడాకారులకు దిశా నిర్దేశం చేశారు.

సీఎం కప్ మండల లెవెల్ కబడ్డీ,వాలీబాల్ పోటీలో సెకండ్ ప్రైజ్ అక్కారం గ్రామ టీమ్స్ గెలుచుకున్నారు. మండల స్థాయి సీఎం కప్ కబడ్డీ మరియు వాలీబాల్ సెకండ్ రన్నర్ ఆఫ్ దమ్యాచ్లు గెలుపొందడం జరిగిందనీ తెలిపారు.

ఈ కార్యక్రమానికి కార్యదర్శి యువజన నాయకులు కటకం రాజు కార్యక్రమానికి హాజరై వారికి పలు సలహాలు సూచనలు చేశారు. దీనికి సహకరించిన అక్కరం సెక్రటరీ నాగరాజు కు ధన్యవాదాలు తెలిపారు.





## అంబేద్కర్ పై దుర్భాషలాడితే చట్టరీత్యా శిక్ష తప్పదు

■ కొంతకాలంగా రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేస్తున్న కొంతమంది మనువాదులు

■ అంబేద్కర్ ను నీచంగా మాట్లాడి ఫేం కావాలన్న దుర్బుద్ధితో కొంతమంది ఆకతాయిల అల్లరి పనులు

■ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై దుర్భాషలాడిన రాజ్ కుమార్ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన మల్కాజ్గిరి మాల సంఘ నాయకులు

**జయభేరి, దమ్మాయిగూడ :**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్ జికె కాలనీలో ఉన్న బస్తీ దవాఖానా ప్రక్కన గ్రౌండ్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద హేళన చేస్తూ.. మహానుభావున్ని దుర్భాషలాడుతూ దూషించిన రాజ్ కుమార్ పై కుషాయిగూడ ఏసీపి కి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో మల్కాజిగిరి మాల సంఘం నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే స్పందించిన ఏసీపి తగు చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య, ఉపేందర్, గణేష్, బైరు అనిల్, గుజ్జుక పరుశురాం, మల్లేష్, పాండు, మాల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో విజేతలకు బహుమతులు





**జయభేరి, మేడిపల్లి :**

సీఎం కప్ 2024 క్రీడోత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని SFS స్కూల్ నందు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మేయర్ అమర్ సింగ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకు మేయర్ అమర్ సింగ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు యాసారం మహేష్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, క్రీడాకారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

■ ఘట్కేసర్ గురుకుల పాఠశాలకు రూ.కోటిన్నర కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

■ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**జయభేరి, ఘట్కేసర్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో నియోజకవర్గానికి కేటాయించిన 10 కోట్ల నిధులలో భాగంగా మంగళవారం ఘట్కేసర్ మండలంలోని గురుకుల పాఠశాలలో మరమ్మత్తులకు 1.50 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జ్ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఎమ్మెల్సీ చీఫ్ విప్ పత్నం మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, ఘటకేసర్ మున్సిపాలిటీ చైర్మన్ పావని యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి



**జయభేరి, మేడిపల్లి :**

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలనీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేల రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేశాము. మంగళవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఎస్సీ వర్గీకరణ మీద బహిరంగ విచారణకు వచ్చేసిన డాక్టర్ జస్టిస్ షామీమ్ అక్తర్ ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో కలిసి తెలంగాణ రాష్టంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. MRPS నాయకులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఊరుకోం

- తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ విజయేందర్
- పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులపై సమీక్ష

**జయభేరి, డిసెంబర్ 10:**

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. ఘట్ కేసర్ లోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు , ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కార్యాలయం లోని అధికారులచే సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకపై ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితె సహించేది లేదని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో సైదులు, ఘట్ కేసర్ తహసీల్దారు, అధికారులు పాల్గొన్నారు.


## సిఎం కప్ క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**జయభేరి, పరకాల, డిసెంబర్ 10:**

మంగళవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ క్రీడలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ చే క్రీడలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన సీఎం కప్ క్రీడలు ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ ఈ క్రీడలు విద్యార్థిని విద్యార్థులు బాగా ఆడాలని క్రీడల వలన పేరు ప్రఖ్యాతలు ఎన్నో సంపాదించుకోవాలని, అలాగే ఈ సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పరకాలకు ప్రథమ స్థానం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుష్మ, పరకాల సబ్ ఇన్స్పెక్టర్ శివకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఎంఇఒ రమాదేవి , మెప్మా సతీష్, దేవిక, బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌస్, కరిత, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామికి మాతృవియోగం



**జయభేరి, వరంగల్, డిసెంబర్ 10:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మాతృమూర్తి బస్వరాజు సరోజన (67) సోమవారం సాయంత్రం సంరక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. మూడు రోజుల క్రితం గుండె సమస్య రావడంతో చికిత్స నిమిత్తం సంరక్ష హాస్పటల్లో చేర్పించారు. హాస్పిటల్ వైద్యులు సోమవారం ఉదయం స్టంట్ వేసినట్లు సమాచారం. గత మూడు రోజులుగా హాస్పిటల్ లోనే చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం సరోజన మృతి చెందడంతో డివిజన్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ లో ఉన్న మంత్రి కొండా సురేఖ ఫోన్ ద్వారా పరామర్శించారు. అలాగే కొండా మురళీ కార్పొరేటర్ నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో కొండా మురళీ తో పాటుగా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కూడా ఉన్నారు.సరోజన అంతక్రియలు మంగళవారం మధ్యాహ్నం కొత్తవాడ లోని స్మశాన వాటికలో జరగనున్నట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## 79వ బూతు నూతన అధ్యక్షునిగా సీరమోని మహేష్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ లో 79వ బూతు నూతన బూత్ అధ్యక్షునిగా సీరమోని మహేష్ యాదవ్ ని అధ్యక్షునిగా శక్తి కేంద్రం రెడ్డి శంకర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, నియోజకవర్గ ఇన్చార్జి చెన్ను వెంకటనారాయణ రెడ్డి పట్టణ ఇంచార్జ్ వానం నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య , ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, రోజుపద్మ, పబ్బు సైదులు, ఎర్ర బిక్షపతి, మహేష్, సతీష్, గంజి అన్వేష్, ఉప్పుతోల వెంకటేష్, జెల్ల శ్రీకాంత్, కిట్టు, కొత్త గోల నందు, సీరమోని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడిగులు వేస్తుంది

- ఐటీఐ మహిళా కళాశాలను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు
- విద్యార్థులకు నూతన టెక్నాలజీతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం - మంత్రి



**జయభేరి, డిసెంబర్ 10:**

విద్యార్థులకు నూతన టెక్నాలజీని అందించడంతోపాటు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఐటి మరియు పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలంలో హిందుస్థాన్ ఏరోనాటికల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఐటిఐ మహిళా కళాశాలను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నూతన నిర్మాణాలు చేపట్టిన ఐటిఐ కళాశాలలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు . ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని , అందులో భాగంగానే రాష్ట్రంలో అధునాతన పరిజ్ఞానంతో కూడిన ఐటిఐ కళాశాలను నిర్మించామన్నారు. ఇక ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహిళా సాధికారత దిశగా ఘట్ కేసర్ మండలంలో మహిళల కోసం నిర్మించిన ఈ ఐటిఐ కళాశాలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఉపాధి పొందే దిశగా అధునాతనమైన ట్రైన్లకు సంబంధించి పరికరాలతో కూడిన తరగతి గదులను నిర్మిస్తామని, తద్వారా ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు.అదేవిధంగా మహిళలకు అవసరమైన విభాగాలలో విభాగాలను గుర్తించి అందుకు అనుగుణంగా తరగతి గదులను పరికరాలతో నిర్మించి వారికి విషయ పరిజ్ఞానం పెంపొందించేలా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. మహిళలకు అవసరమైన ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు మిషనరీ తో పాటు కొత్త కొత్త హంగులతో ఏ విధంగా తయారు చేయాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మంత్రి ఉదాహరణగా సూచించారు . అనంతరం మంత్రి కళాశాల . ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఘట్ కేసర్ లోని గురుకుల జూనియర్ కళాశాలలో కోటి 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, అక్కడే సీఎం కప్ ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో సైదులు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో పండ్లను పంపిణీ

- మూడుచింతలపల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణ రెడ్డి
- సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉప సర్పంచ్



**జయభేరి, డిసెంబర్ 10:**

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా జగన్ గూడలోని హోం ఫర్ ద డిసబుల్డ్ అనాధాశ్రమంలో మూడు చింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, తల్లిదండ్రులేని అనాధలకు సేవ చేయడం ఎంతో భాగ్యం కలుగుతుందని ఆయన అన్నారు. అనాథ పిల్లలకు సేవ చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ, బట్టలను కూడా పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు కే బాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు మేడోజ్ బలరాంచారి, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు తోకల చెన్నారెడ్డి, విష్ణు, రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం



**జయభేరి, పరకాల డిసెంబర్ 10:**

మంగళవారం పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణము భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణం బిఆర్ఎస్ నాయకులు, పరకాల మండలం అధ్యక్షులు, మండలం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్ళు పెడుతుంది అని ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపింది తెలంగాణ తల్లి అని ఆ తల్లి రూపురేఖల్ని మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ. ప్రపంచంలో అందరూ పూలతో పూజ చేస్తే పూలనే పూజిస్తూ కోట్లాది ఆడబిడ్డలు చేసుకునే పండుగ ఇది. అలాంటి మన బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయంచేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయం అని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాము అటువంటి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తును పోలినటువంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం తెలంగాణ వాదానికి ద్రోహం చేయటమే అని, ఇతర రాష్ట్రాలలో ఉన్న విగ్రహాలు కానీ భారత మాత విగ్రహం కానీ ఉన్నటువంటి రూపాన్ని ఆనాడు తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా కెసిఆర్, మేధావులు అందరు కలిసి విగ్రహాన్ని తయారు చేయించినారు. అటువంటి విగ్రహ ప్రతిష్టను తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్న కాంగ్రెస్ చర్యలను ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలం పట్టణము సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యువ నాయకులు కార్యకర్తలు నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు గత 6 నెలల జీతాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం శానిటేషన్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పరవాడలో జరిగిన సమావేశంలో గనిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేకపోవడం, ఎటువంటి ప్రమాద వశాస్తూ మృతి చెందిన ఇన్సూరెన్స్ లేకపోవడంతో అకాల మరణాలు సంభవిస్తే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు. ఇప్పటికే శానిటేషన్ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే ఆరు నెలల బకాయి జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఐడెంటిటీ కార్డులు, యూనిఫామ్ వంటి సౌకర్యాలు ప్రభుత్వం వెంటనే కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ యూనియన్ మండల అధ్యక్షురాలు పి రామలక్ష్మి, కార్యదర్శి ఏ ముత్యాలమ్మ, బి పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## కబేళాలకు తరలిపోతున్న రాజన్న కోడెలు

**జయభేరి, కరీంనగర్, డిసెంబర్ 10:**

వేములవాడ రాజన్న కోడెలకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రాజన్న కోడెలను కబేళాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆగస్టు 12న 60 కోడెలను రాంబాబు అనే వ్యక్తికి ఆలయ ఈవో అప్పగించారు. మంత్రి మెప్పు కోసం నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించినట్టు తెలుస్తోంది. దీంతో మంత్రి కొండా సురేఖ సిఫార్సుతో రాజన్న ఆలయ కోడెలు పక్కదారి పట్టాయనే ఆరోపణలు వస్తున్నాయి.ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సిఫారసుతో తెచ్చిన 60 కోడెల్లో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగిలిన వాటి గురించి ఆరాతీయగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సదరు గోశాల నిర్వాహకుడు వీటి రాజన్న కోడెల గురించి పొంతన లేని సమాధానాలు చెప్పడం అనుమానాలను పెంచుతోంది. గోశాల ముసుగులో గోవులను కబేళాలకు తరలిస్తున్నట్టు అతనిపై ఆరోపణలు వస్తున్నాయి.గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబుకు వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 60 కోడెలను ఇచ్చారు. కానీ.. అతను చెప్పిన గోశాలలో ప్రస్తుతం 11 మాత్రమే ఉన్నాయి. మిగతా గోవులను విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన గతేడాది ఫిబ్రవరి 1న తమ కుటుంబ సభ్యుల పేరుతో రాజేశ్వర సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలుస్తోంది.గీసుకొండ మండలం గట్టుకిందిపల్లెలో డీబీఎం38 సబ్ కెనాల్ పక్కన నాలుగు నెలల కిందట చిన్నపాక వేశారు. అందులోనే చిన్న గోశాల ఏర్పాటు చేశారు. తర్వాత వేములవాడ ఆలయం నుంచి 60 కోడెలను తీసుకొచ్చారు. అందులో 49 కోడెలను అమ్ముకున్నారని.. విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారువరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో.. మంద స్వామి, రాంబాబు కలిసి ఐదేళ్ల కిందట హనుమాన్ గోశాలను నిర్వహించారు. పలు ఆలయాల నుంచి గోవులను తీసుకొచ్చి సంరక్షణ పేరిట వీరు కబేళాలకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి. కబేళాలకు అమ్ముతుండగా తాము అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు.ఈ వ్యవహారం బయటకు రావడంతో.. హనుమాన్ గోశాలను మూసివేశారు. మళ్లీ కొత్తగా గట్టుకిందిపల్లెలో గోశాల ఏర్పాటు చేసి.. దీని ద్వారా దందా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. తాను వేములవాడ నుంచి 60 కోడెలను తీసుకొచ్చింది వాస్తవమేనని గోశాల నిర్వాహకుడు రాంబాబు చెబుతున్నారు. కానీ.. ప్రస్తుతం తన వద్ద 11 ఉన్నాయని అంటున్నారు. తాను తీసుకొచ్చిన వాటిల్లో 26 కోడెలను తిరిగి వేములవాడలోని గోశాలలో అప్పగించానని చెబుతున్నారు. మిగతా వాటిల్లో కొన్ని చనిపోగా.. మరికొన్ని తీసుకొస్తుండగానే పారిపోయినట్లు వింత సమాధానాలు చెప్పారు .ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారడంతో.. పోలీసులు దృష్టి సారించారు. 49 కోడెలను అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. దీనిపై విచారణ చేస్తున్నామని, రాంబాబు ఒక్కరికే 60 కోడెలను ఎలా ఇచ్చారనే విషయమై వేములవాడ ఈవోకు లెటర్ రాశామని పోలీసులు చెబుతున్నారు. ఈవో నుంచి రిప్లై వచ్చాక.. దాన్నిబట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యవహారంలో మంత్రి సురేఖ సిఫారసు లెటర్ కీలకంగా మారింది. మంత్రి రాంబాబుకు లెటర్ ఎందుకు ఇచ్చారనే చర్చ జరుగుతోంది.



# రైతులను దోచుకుంటున్న మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలి

■ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి

**జయభేరి, పరకాల, డిసెంబర్ 10:**



దామెర మండలంలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దోపిడిని అరికట్టి సకాలంలో రైతులకు బోనసుతో కలిపి డబ్బులను అకౌంట్లలో జమ చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు. దామెర మండలంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అనేక ఒడుదొడుకులను తట్టుకొని వరి ధాన్యాన్ని పండిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరైన కనీస ఏర్పాటు లేకపోవడం వల్ల మిల్లర్ల చేతిలో బందీలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటి సాకులతో బస్తాకు రెండు కేజీల నుంచి 5 కేజీల వరకు కోత విధిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తూ దోచుకుంటున్నారని అదేమని రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంలో మాకు బియ్యం రావడంలేదని చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, పరదాలు, తేమ యంత్రాలు అందుబాటులో లేవన్నారు. రోజుల తరబడి కొనుగోలు సెంటర్లలో, రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పచేసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యంలో 10శాతం కూడా కాంటాలు కాని వైనం నెలకొన్నదని పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు సెంటర్లలో ఇదే తంతు కొనసాగుతోందన్నారు. ధాన్యం కాంటాలు అయినా లారీల కోసం రైతులు వేచి చూడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. వాతావరణ మార్పు, వర్ష సూచనతో రైతులు ఆందోళన చెందుతున్నారని, తరుగు పేరుతో మండలంలోని అన్నపూర్ణ ఇండస్ట్రీల్ కింటాకు 5 కేజీల ధాన్యం తీసుకుంటుందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొచ్చు కళ్యాణ్, కే వేణు, రైతులు కళ్యాణి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

■ చిన్న ముత్యాలమ్మ దేవాలయం అధ్యక్షులు నీల రవి కుమార్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో ఈ నెల 12 జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలనీ చిన్న ముత్యాలమ్మ దేవాలయం అధ్యక్షులు నీలా రవి కుమార్ పేర్కొన్నారు. దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ, యశోద హాస్పిటల్, మలక్పేట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని నీల పాండరయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ యశోద మలక్పేట వారి ఆధ్వర్యంలో బోన్ డెన్సిటీ టెస్ట్ తో పాటు షుగర్, బీపీ, ఈసీజీ, టుడికో, బిఎంఐ, కంటి శస్త్ర చికిత్సలు, గుండె, మోకాళ్ల, నొప్పులు, స్త్రీల వైద్య నిపుణులు తదితర వ్యాధుల కు సంబంధించిన వైద్యులచే ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు,అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు.

## గంజాయి ముఠా అరెస్టు



**జయభేరి, కోవూరు:**

పశ్చిమగోదావరి మొగల్తూరు మండలంలో గంజాయి ముఠా గుట్టు రట్టయింది. గంజాయి విక్రయిస్తున్నార పక్కా సమాచారంతో గ్రామంలోని బండి ముత్యాలమ్మ ఆలయ సమీపంలోని భోజనశాల వద్ద పోలీసులు దాడి చేసి 10 మందిని పట్టుకున్నారు వారి వద్ద 19 గంజాయి లిక్విడ్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద చెప్పారు . మొగల్తూరు పోలీస్ స్టేషన్ లో డాక్టర్ శ్రీ వేద మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో పాత నేరస్థుడు పొన్నమండ కృష్ణ ప్రసాద్ కీలకమన్నారు. గతంలో అతనిపై అనేక కేసులు ఉన్నాయన్నారు. గంజాయి లిక్విడ్ గా తీసుకొచ్చి నరసాపురం ,పాలకొల్లు ప్రాంతాల్లో అమ్మాలని ప్లాన్ చేశారన్నారు.

జిల్లాకు శివారులో ఉన్న మొగల్తూరులో అమ్మితే ఎవరికి అనుమానం రాదన్న ఉద్దేశంతో ముత్యాలపల్లి గ్రామాన్ని ఎంచుకున్నారు. అయితే పక్కా సమాచారం సీఐ దుర్గాప్రసాద్ ,మొగల్తూరు ఎస్సై వాసులు దాడి చేసి నిందితుల్ని పట్టుకున్నారన్నారు మరొకరి కోసం గాలిస్తున్నట్లు డిఎస్పి చెప్పారు

## తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం

■ వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 10:**



కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా మంగళవారం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం 1వ డివిజన్ ఎర్రగట్టు గుట్ట సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్బంగా వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సంగాల విక్టరీబాబు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని, తన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక కూడా తన ప్రవర్తన మారటం లేదు అని మండిపడ్డారు.నాడు సోనియా గాంధీని బలి దేవత అని అన్న రేవంత్ రెడ్డి అదే నేడు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి సిగ్గు అనిపిస్తలేదా అని ప్రశ్నించారు ? తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ, మహిళాభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మా ప్రభుత్వం అనడానికి నీకు నోరేలా వచ్చింది? అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకో వాటిని మార్చి చరిత్ర ని మార్చాలనుకోవటం నీ మూర్ఖత్వం అని అన్నారు. నీకు ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న మీ ప్రవర్తన మార్చు కోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండజిల్లా మాజీ అత్మ ఛైర్మన్ కందుకూరి చంద్ర మోహన్,హసన్ పర్తి బిఆర్ఎస్ మండలం అధ్యక్షులు బండి రజినికుమార్, చల్లా వెంకటేశ్వర రెడ్డి, 55డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్, 65 డివిజన్ నాయకులు నద్దునూరి నాగరాజు,సూరం వాసుదేవరెడ్డి, చుంచు విజేందర్, చుంచు రవి, బిఆర్ఎస్ యూనాయకులు జెట్టి రాజేందర్, ఎర్రగట్టు గుట్ట అధ్యక్షులు మూల దేవేందర్, తోట నాగరాజు, గరిగే మురళి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

■ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**జయభేరి, దేవరకొండ :**



పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న 4500 కోట్లను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ పిల్లలకు పెండింగ్స్ స్కాలర్షిప్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసి చదువుకు దూరం చేసేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. దాంతోపాటు బీసీ సంక్షేమ హాస్టళ్లకు సొంత భవన నిర్మాణం కనీస వసతులు ఏర్పాటు చేస్తూ విదేశీ విద్యకు 25 లక్షలు స్టైపాండ్ రూపంలో స్కాలర్షిప్లను ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్లో ప్రతి సంవత్సరానికి ప్రతి విద్యార్థికి 20వేల వరకు స్కాలర్షిప్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, కూరెళ్ళ కృష్ణ చారి,ఏకుల రాజారావు, కొండ లంతా, ఆల్ ఇండియా సైనిక్ టెల్ కన్వీనర్ జిల్లా రాములు, రెడ్డి కోటేష్,కానుగుల మోహన్, మాకం చంద్ర మౌళి, తూటపల్లి శీను, పున్న వెంకటేష్,అంజి గౌడ్, మునిని సత్యం, ప్రవీణ్, ప్రైవేట్ కళాశాల యజమాని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి ముద్దు.. సవతి తల్లి వద్దు

■ తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

**జయభేరి, మేడ్చల్ :**



తెలంగాణ తల్లి ముద్దు... సవతి తల్లి వద్దు అనే నినాదంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసలైన తెలంగాణ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని , పూడూరు, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి, మండలంలోని రాజబొల్లారం గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్బంగా మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తల్లిని మార్చే సంప్రదాయానికి తెర లేపడం బాధాకరం అన్నారు. తెలంగాణ ప్రజలు ఏళ్ల నుండి కొలిచే తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మార్చి కాంగ్రెస్ తల్లి విగ్రహ ఏర్పాటు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతినేలా చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పి తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్పు పై పునరాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, గుండ్లపొచ్చంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బాబూ యాదవ్, జగన్ రెడ్డి, , గణేష్, మేడ్చల్ సొసైటీ చైర్మన్ రాణదీప్ రెడ్డి, కౌన్సిలర్ గణేష్, మాజీ ఎంపీటీసీ రఘు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ గౌడ్, రఘుపతి రెడ్డి, మహేందర్ ముదిరాజ్, శైలెందర్, తదితరులు పాల్గొన్నారు.





## కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**జయభేరి, జగదేవ్పూర్, డిసెంబర్ 10 :**

మండలంలోని దౌలపూర్ గ్రామంలో రైతు వంటేరు సంజీవరెడ్డి ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా సాగు చేసిన కంది పంటను మండల వ్యవసాయ అధికారి వసంతరావు మంగళవారం సందర్శించి పలు సూచనలు చేశారు. కంది పంట కాత మరియు పూత దశలో ఉందని, కాయ తొలిచే మారుకా మచ్చల పురుగు మరియు శనగపచ్చ పురుగు ను అక్కడక్కడ గమనించడం జరిగిందని దీని నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిలో భాగంగా పురుగును తట్టుకునే LRG 41, ఐ.సీ.పీ.ఎల్ 332 రకాలను విత్తుకోవాలని, లేక గట్లపై అక్కడక్కడ బంతిపూల మొక్కలను నాటినట్లయితే రెక్కల పురుగులు వాటిపై గుడ్లు పెడతాయి వాటిని ఏరి చంపివేయాలి. పైరు విత్తిన 90 100 రోజుల్లో చిగుళ్ళను ఒక అడుగు మేరకు కత్తిరించినట్లయితే రెక్కల పురుగు గుడ్లు పెట్టవని అన్నారు. పంట పూత దశకు రాగానే ప్రతి ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుని పురుగుల ఉధృతి గమనిస్తూ తదనగుణంగా సస్య రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. రెక్కల పురుగు గుడ్లను మరియు తొలి దశ పురుగులను గమనించిన వెంటనే 5% వేప గింజల కషాయం లేదా వేప నూనె 5 మి. లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. కంది పిందె దశ కు వచ్చే ముందు ప్రొఫెనోపాస్ 2.0 మి. లి లీటర్ నీటి కలిపి పిచికారి చేసి గుడ్లను నాశనం చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న ఎడల పైరు మొగ్గ / తొలిపూత దశలో క్లోరిపైరీఫాస్ 2.5 మి. లి, పిందె మరియు కాయ దశలో క్వినాల్ పాస్ 2.0 మి. లి లేక ఎసిఫేట్ 1.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. అవసరాన్ని బట్టి ఇంకా పురుగులు మిగిలి ఉండి నిర్ణీత తీవ్రత స్థాయి కన్నా అధికంగా ఉంటే ఇండాక్సికార్బ్ 1.0 మి. లి లేదా థయోడికార్బ్ 1.0 గ్రా లేదా క్లోరాంట్రనీలిప్రోలు 0.3 మి. లి లేదా స్పైనో సాడ్ 0.3 మి. లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే మంచి ఫలితం ఉంటుందని, అవసరాన్ని బట్టి మందు మార్చి 2 వ పర్యాయం పిచికారి తీసుకోవాలన్నారు.


## రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు డివైఎఫ్ఐ లేఖ




**జయభేరి, హన్మకొండ, డిసెంబర్10:**

రైతులను, ప్రభుత్వంను మోసం చేస్తున్న హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలోని కార్తికేయ, శాయంపేట మండలం గట్లకానీపర్తి లక్ష్మీ నరసింహ, కమలాపురం మండలంలోని శ్రీశైలం మల్లన్న, వీరభద్ర తో పాటు గతంలో సీఎంఆర్, ఎగగొట్టిన లక్షల రూపాయలు బకాయిలున్న, ప్రభుత్వంకు చెల్లించకుండా మోసం చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పౌరసరపరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ కు పోస్ట్ ఆఫీస్ ద్వారా లేఖ పంపారు. గతంలో రబీ, ఖరీఫ్ సీజన్ లలో సిఎంఆర్ బకాయిలు చెల్లించని రైస్ మిల్లులపై ఆర్ఆర్ యాక్ట్ ద్వారా ఆస్తులను వేలం పెట్టాల్సింది పోయి ఇప్పటివరకు అది జరగడం లేదని, గట్ల కానపర్తి లక్ష్మీనరసింహ మిల్లు కు పరిమితికి మించి ధాన్యం నిల్వలు ఉన్నాయని, 75 ఎసికెలకు అగ్రిమెంట్ చేసుకుని 35 లక్షల పెండింగ్ లో ఉన్న ధాన్యం సరఫరా చేస్తున్నారని, కమలాపురం మండలంలో ఉన్న రెండు రైస్ మిల్లులకు అదే పరిస్థితిని అని, కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్న ధాన్యం పంపిణీ చేస్తున్నారని, గతంలో డిపాల్టర్ ఉన్న రైస్ మిల్లర్లకు ధాన్యం పంపించడం ద్వారా జిల్లా అధికారులు ఉద్దేశపూర్వకంగానే పంపిస్తున్నారని దాంతో అనేక అనుమానాలకు తావిస్తుందని, ఇప్పటికే రైతుల ధాన్యాన్ని తరుగు పేరుతో తీసుకోవడం, సకాలంలో డబ్బులు అందించకపోవడంతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులను ప్రజలను మోసం చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి నాయకులు పాణి సంజయ్, కిరణ్, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక ఇంటి నుంచి పౌరసేవలు




**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10:**

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యాప్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి. తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్ వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.



## అన్నదానం మహా దానం

- బిఆర్ఎస్ నాయకులు ఎన్సీ సంతోష్

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 10 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడి పెట్ హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ వారి పెద్ద కుమారుడు అత్తెల్లి నిఖిల్ మరియు వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్సీ సంతోష్ మాట్లాడుతూ అంగడిపేట హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ.బాగుండాలని,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని,ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం,ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు అత్తెల్లి లక్ష్మయ్య, అత్తెల్లి అఖిల్, నోముల మహేందర్, శ్రీహరి, లక్ష్మణ్, విజయ్,హనుమంత్, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం..!

- సీఎం కప్పు క్రీడలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి



**జయభేరి, కొండపాక, డిసెంబర్ 10 :**

సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని వేద ఇంటర్నేషనల్ పాఠశాల ఆవరణలో వెంకటేశ్వర్లు తహసిల్దార్ దిలీప్ నాయక్ మల్లికార్జున్ రెడ్డి విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరెడ్డి సత్తయ్యల ఆధ్వర్యంలో మండల సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అట్టహసంగా ప్రారంభించారు. అనంతరం అధికారులు వర్సెస్ ప్రజాప్రతినిధులుగా విద్యార్థుల్లో మమేకమై ఆటలాడారు వాళ్ళ చిన్నతనాన్ని గుర్తు చేసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పేదవాడికి చేదోడు వధుడుగా ఉండేందుకు అనేక గ్యారెంటీలను ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాలను ప్రోత్సహిస్తుందన్నారు. పీడీ లు భాస్కర్ రెడ్డి,ఉప్పలయ్య, రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఉమ్మడి మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు కబడ్డీ పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వివాహానికి ఆర్థిక సహాయం అందజేత



**జయభేరి, ములుగు, డిసెంబర్ 10 :**

మండలంలోని పేద కుటుంబలకు అండగా పార్టీ తరపున ఉంటామని జుబెర్ తెలిపారు. ఈ సంధర్భంగా మండల కేంద్రమైన ములుగు లో చాకలి నరసమ్మ కుమార్తె వివాహం కొరకు మన తెలంగాణ స్టేట్ బీఆర్ఎస్ యూత్ వింగ్ & ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబైర్ 25000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వివాహ ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు.

## జిల్లా ఆర్యవైశ్యులకు రుణపడి ఉంటా..

- నియాక పత్రాన్ని అందుకుటున్న రావికంటి చంద్రశేఖర్ గుప్తా



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 10 :**

సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర సెక్రటరీ గంప శీను, మాజీ అధ్యక్షులు రత్నాకర్, కాచం నవీన్, మంచాల శ్రీనివాస్, సమక్షంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా నియామక పత్రాలు అందుకున్న ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవాదళ్ అధ్యక్షులుగా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, జిల్లాలో ఆర్యవైశ్య నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని జిల్లా ఆర్యవైశ్యులందరికీ అండగా ఉంటానని వాసవి మాత ఆశీస్సులతో మునుముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# తెలంగాణ తల్లి రూపం లేకుండా చేసిన అసమర్థుడు రేవంత్ రెడ్డి

- అసలైన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజి ఎఫ్డిసి, ఎమ్మెల్సీ
- ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి
- బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 10 :**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తూ కాంగ్రెస్ హస్తం గుర్తు తల్లిని సెక్రటేరియట్లో పెట్టిన సందర్భంగా అసలైన తెలంగాణ తల్లికి అన్యాయం జరిగిందని మంగళవారం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసినా గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు అసత్యపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తలరాతను మారుస్తానని చెప్పి అసలైన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చరని అని వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ అస్తిత్వాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలోని బాసులకు తాకట్టు పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ తల్లిని మార్చడం తెలంగాణ నేల అస్తిత్వం ఆత్మగౌరవంపై దాడే అని కొనియాడారు.రాజాసం ఉట్టిపడే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి ధనికంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా హస్తం గుర్తుతో ఏర్పాటు చేసిన దివాలా ప్రతిరూపంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్లో ప్రతిష్టించడం చాలా సిగ్గుచేటని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 14 సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీలేని పోరాటం చేసి చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రం అంటే బతుకమ్మకు ప్రతీకగా, తెలంగాణ రాష్ట్రం అంటే పాడి పంటలకు ప్రతీకగా, తెలంగాణ రాష్ట్రం అంటే రాణి రుద్రమదేవి పోరాటం గుర్తుకు వచ్చేలా, తెలంగాణ తల్లి రూపాన్ని కెసిఆర్ ఆరోజు తెలంగాణ భవన్లో ప్రతిష్టించారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు.



మార్పు తీసుకొస్తామని చెప్పి ఉత్తరప్రగాలు బాలు పలికి అబద్ధపు అసత్యపు ప్రచారాలతో గద్దెలెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లుల మార్పు చేయడమేనా తీసుకువచ్చిన మార్పుని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ అస్తిత్వానికి చైనాలైన బతుకమ్మను, బతుకమ్మ చీరలను, ఆటపాటలను జరిపి తెలంగాణను మాయం చేసే కుట్రలను తెగబడుతుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్యలతో ఉద్యమానికి అమరత్వానికి ప్రతిరూపమైన తెలంగాణ తల్లి కన్నీరు పెడుతుందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ మూర్ఖత్వపు ఆలోచనలు మార్చుకోవాలని తెలిపారు కాంగ్రెస్ తల్లిని తీసివేసి అసలు అయినా తెలంగాణ తల్లిని సచివాలయంలో పునర్ ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, వివిధ మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, పిఎసిఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు,సర్పంచులు,ఎంపిటిసిలు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అండగా జిల్లా కలెక్టర్

- చరవాణిలో ఎమ్మార్వో తో మాట్లాడి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చెసి ఇవ్వాలంటూ కలెక్టర్ ఆదేశాలు
- సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**జయభేరి, గజ్వేల్/ సిద్దిపేట :**




కొండపోచమ్మ సాగర్ భూనిర్వాసితులకు అండగా ఉంటానని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులైన మామిడ్యాల గ్రామస్తులు ప్రజావాణిలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ,ప్లాట్లు ఇల్లు రాలేదని జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ మను చౌదరి నిర్వాసితులతో మాట్లాడుతూ మీకు రావాల్సిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు ఇప్పిస్తామని చరవాణిలో ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డితో మాట్లాడి మామిడ్యాల గ్రామస్తులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామస్తుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని చరవాణిలో ఎమ్మార్వో తో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

**రెండు రోజులలో లిస్టు వెరిఫై చేయించి ఇస్తాము ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి**

మామిడ్యాల గ్రామస్తులు జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసిన అనంతరం ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డిని కలిశారు. ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారు నాతో చరవాణిలో మాట్లాడారని గ్రామంలో ఎంత మందికి ఫుల్ ప్యాకేజీలు,18 సంవత్సరాల నిండిన వారికి ప్లాట్లు, ఒంటరి మహిళలకు ఎంతమందికి రావాలో లిస్టు వెరిఫై చేయించి రెండు రోజులలో ఇస్తామని ఆయన అన్నారు.

**జిల్లా కలెక్టర్ కు రుణపడి ఉంటాము భూ నిర్వాసితులు**

కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరి గారికి రుణపడి ఉంటామని తెలిపారు. ఏడు సంవత్సరాల నుండి తిరుగుతున్న కూడా మమ్మల్ని ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని మా భూములు మా తాతలు సంపాదించిన ఆస్తిని ప్రభుత్వానికి ధారపోసమని అయినా కూడా మమ్మల్ని పట్టించుకున్న పాపన పోలేదని వారన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మాను చౌదరి సార్ మాతో మాట్లాడి మా సమస్యలు పరిష్కరించి మాకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లు ఇప్పించినందుకు ధన్యవదాలు తెలుపుకుంటున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామన్నడం సంతోషమని అలాగే వారు నిండు నూరేళ్లు సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు తెలిపారు.





## మానవ తప్పిదం... మనుగడకే ప్రమాదం

- వరి కోయలు కాల్చి భూసారాన్ని తగించొద్దు

**జయభేరి, వర్గల్, డిసెంబర్ 10 :**

వరి కొయలను కాలిస్తే పర్యావరణానికి నష్టం వాటిల్లు తుందని మండల వ్యవసాయ అధికారిణి శేషశయన తెలిపారు. వరికొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, వేడి వలన భూమి సారం కోల్పోతుందిని తెలిపారు. భూమిలో నత్రజని, ఫాస్పరస్ వంటి పోషకాల శాతం తగ్గుతుందిని మరియు మేలు చేసే సూక్ష్మ పదార్థాలు జీవులు చనిపోతాయి. ఈ చర్యల వల్ల భూసారం దెబ్బతిని దిగుబడులు తగ్గిపోతాయి. అందువల్ల రైతులందరూ వరికొయ్యలను కొల్చడం మానుకోవాలని తెలిపారు.వరికొయ్యలను కాల్చకుండా నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితి అవశేషాలు రెండు వారాల్లో మురిగిపోయి పోషకాలుగా సిందుతాయి. ఈ చర్య వల్ల తరూపతో డి.ఎ.పి. వాడకం తగ్గుతుంది మరియు వరిగొయ్యలు మురిగి ఎరువు తవోరవుతుంది. నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది. ఎకరానికి 50 kgs S.S.P (సింగిల్ సూపర్ ఫెస్పేటి) చల్లుకోవడం వల్ల భూమీ దెబ్బతినకుండా భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ ధర్మేందర్, సంతోష, భారతి,సుప్రజా,సునీత మరియు రెతులు సంతోషరెడ్డి నర్సింలు, విద్యాకుమార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు .

## మేడిపల్లిలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన జంట కార్పొరేషన్ల మాజీ మేయర్లు

**జయభేరి, మేడిపల్లి :**

సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహా మార్పును నిరసిస్తూ జంట కార్పొరేషన్ల మాజీ మేయర్లు జక్కా వెంకటరెడ్డి, సామల బుచ్చిరెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేడిపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షమించమని పాలాభిషేకాలు చేస్తూ వేడుకున్నారు...మాజీ మేయర్ జక్క వెంకటరెడ్డి మాట్లాడుతూ విగ్రహంలో బతుకమ్మను తొలగించి తెలంగాణ ప్రజల మనోభావాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తుందన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని మార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసే వరకు మా పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు


- తిగుల్ ఇందిరమ్మ కమిటి సభ్యులు వెల్లడి

**జయభేరి, జగదేవపూర్, డిసెంబర్ 10 :**




అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు అందించడం జరుగుతుందని తిగుల్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాములమ్మ, భారతి, బిక్షపతి, నర్సింలు, మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మంజుల మహేందర్ రెడ్డి లు తెలిపారు. మంగళవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులను కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటికి సహకరించిన డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో అర్హులైన పేదలను ఇందిరమ్మ కమిటి ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

గ్రామంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హస్తం పేదల నేస్తమని, పేదల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు లోకేష్, నాయకులు జనార్ధన్ రెడ్డి, నర్సింహరెడ్డి, జంగని అయిలయ్య, వెంకట్ రెడ్డి, రాములు, బాల్ రెడ్డి, శ్రీరాంరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# జిమ్‌లో సాగరకన్య..

ఎన్ని సినిమాలు చేశామన్నది.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్ర చేశామన్నది ముఖ్యం. అలాంటి పాత్రతోనే తెలుగు ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది బాలీవుడ్ భామ శిల్పాశెట్టి. బీటౌన్‌లో ఉన్న లీడింగ్ భామల్లో ఒకరిగా కొనసాగుతున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుందని తెలిసిందే. ఐదు పదుల వయస్సు దగ్గరికొస్తున్నా (49) ఆ ఛాయలేమి కనిపించకుండా జీరో సైజ్ ఫిజిక్‌ను మెయింటైన్ చేస్తూ కొత్త తరం హీరోయిన్లకు స్ఫూర్తిగా నిలుస్తుంది. తన టైం టేబుల్‌లో తప్పకుండా జిమ్ సెషన్ ఉండేలా చూసుకునే ఈ భామ తాజాగా జిమ్‌లో ఉన్న స్టిల్‌ను నెట్టింట పోస్ట్ చేసింది. బ్లాక్ జిమ్ వేర్‌లో హొయలుపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇప్పుడీ ఫొటోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి. చాలా కాలంగా రియాలిటీ షోలతో బిజీగా మారిపోయిన ఈ భామ అప్పుడప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై మెరుస్తుంటుంది. ప్రస్తుతం కన్నడ యాక్టర్ ధృవ సార్జా హీరోగా నటిస్తోన్న కేడీ.. ది డెవల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నారు.



# నా కెరీర్‌లో బెస్ట్ రోల్ ఇదే

‘అందచందాల ఆవిష్కరణకే పెద్ద పీట వేసే ఈ గ్లామర్ ఫీల్డ్‌లో అభినయానికి ఆస్కారమున్న పాత్రలు దొరకడం అరుదు. ఎప్పుడో సడెన్‌గా అలాంటి పాత్రలు తలుపు తడతాయి. అలాంటి పాత్రనే ‘సూర్య44’(వర్కింగ్ టైటిల్)లో చేశాను. ఇప్పటివరకు నా కెరీర్లో ది బెస్ట్ కేరక్టర్ ఇదే అని ఘంటాపథంగా చెప్పగలను’ అంటున్నది అందాలభామ పూజా హెగ్డే. ప్రస్తుతం ఈ బుట్టబొమ్మ.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినిమాలు కూడా చేస్తూ బిజీబిజీగా ఉన్నది. తాను చేస్తున్న సినిమాల్లో ‘సూర్య 44’ ఒకటి. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలోని తన పాత్ర గురించి ఇటీవల చెన్నైలో మాట్లాడింది పూజా హెగ్డే. ‘ప్రేమ, యుద్ధం, నవ్వు.. ఈ మూడింటి చుట్టూ తిరిగే కథ ఇది. ఇప్పటివరకూ ఇలాంటి కాన్సెప్ట్ రాలేదు. ఈ కథకు నా పాత్ర వెన్నెముక. సూర్య లాంటి సూపర్‌స్టార్ నటిస్తున్న చిత్రంలో ఇంత ప్రాధాన్యత ఉన్న పాత్ర దక్కడం నిజంగా అదృష్టమే. షూటింగ్ కంప్లీట్ అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతున్నది. అందరితోపాటు నేనూ ఈ సినిమాకోసం ఎదురు చూస్తున్నాను’ అని తెలిపింది పూజా హెగ్డే. ఈ సినిమాతోపాటు బాలీవుడ్‌లో ‘దేవా’ అనే సినిమా, అలాగే వరుణ్‌ధావన్ జోడీగా మరో సినిమా చేస్తూ బిజీగా ఉన్నది పూజా హెగ్డే.



# హృద్యమైన ప్రేమకథ ప్రణయ గోదారి

సదన్, ప్రియాంక ప్రసాద్ జంటగా నటిస్తున్న చిత్రం ‘ప్రణయ గోదారి’. పీఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో పారమళ్ల లింగయ్య నిర్మిస్తున్నారు. ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మాత రాజ్ కందుకూరి, సోహెల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా దర్శకుడు విఘ్నేష్ మాట్లాడుతూ ‘ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ సినిమా తీశా. అందమైన గోదారి నేపథ్యంలో హృద్యమైన ప్రేమకథగా ఆకట్టుకుంటుంది. పాటలకు మంచి స్పందన లభిస్తున్నది. తప్పకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది’ అన్నారు. ఈ టైటిల్ తనకు ఎంతగానో నచ్చిందని, మార్కండేయ సంగీతం బాగుందని నిర్మాత రాజ్ కందుకూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# అంతకుమించితే ప్రమాదం!

వ్యాయామం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిమితికి మించి శరీరాన్ని ఇబ్బందిపెడుతూ కష్టాలను కొనితెచ్చుకోవద్దని సలహా ఇచ్చింది కథానాయిక రకుల్‌ప్రీత్‌సింగ్. ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యతనిచ్చే ఈ భామ రెండు నెలల క్రితం జిమ్‌లో గాయపడిన విషయం తెలిసింది. 80 కిలోల బరువును ఎత్తే క్రమంలో ఆమె వెన్నెముకపై అధికభారం పడటంతో అనారోగ్యానికి గురైంది. ఇటీవల కోలుకున్న ఈ భామ తన ఆరోగ్యం గురించి అప్‌డేట్ అందించింది. ఆరోగ్యపరంగా శరీరం అందించే సంకేతాలకు జాగ్రత్తగా గమనించాలని, అందుకు అనుగుణంగా నడచుకోవాలని సూచించింది. ‘వెన్నెముక గాయం రెండువారాల్లో తగ్గిపోతుందనుకున్నా. కానీ రెండు నెలల టైమ్ పట్టింది. ఈ గాయం వల్ల కఠినమైన వ్యాయామాలకు దూరంగా ఉంటున్నా. సరళమైన ఆహారాన్ని తీసుకుంటున్నా. మన శారీరక పరిమితిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉంటుంది. కానీ ఒక్కోసారి అంతకుమించిన శ్రమతో ఇబ్బంది పెడతాం. అలాంటి తప్పుల వల్లే అనుకోకుండా ప్రమాదంలో పడతాం’ అని చెప్పుకొచ్చింది ఇటీవల సినిమాలకు కాస్త గ్యాప్ వచ్చిన రకుల్ ప్రీత్.. రాబోవు ఏడాదిలో తాను నటించిన మూడు చిత్రాలు విడుదలకానున్నాయని తెలిపింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com